# Telugu Sampradaya Paatala

## Pelli Paatalu

**Table of Contents**

## Table of Contents

**పళ్ళు తోము పుడకలు పాట. ....................2**
**పళ్ళుతోముట ....................3**
**వియ్యపురాలి పాట ....................4**

## పళ్ళు తోము పుడకలు పాట.

మేలుకొ పెద్ద వదిన మేలుకో చిన్న వదిన మేలుకొ బుల్లి వదిన మేలుకో

1) కాళ్ళ కిందికి రెండు కప్ప పిల్లలు వచ్చె
కాంత వియ్యపురాల మేలుకో .మే .

2) చేతి కిందికి రెండు చేప పిల్లలు వచ్చె చేడె వియ్యపురాల మేలుకో.మే.

3) ముక్కు కిందికి రెండు ముంగీసలొచ్చెను ముగిద వియ్యపురాల మేలుకో.మే.

4) నడుము కిందికి రెండు నల్లి పిల్లలు వచ్చె నాతి వియ్యపురాల మేలుకో .మే

# పళ్ళుతోముట

పళ్ళు తోమ పిలచేరు పాచి వదనలను
నంగానాచి వదినలనూ
 పాచి పళ్ళ వదినగారు
 లేచి రావమ్మా

రావి పుడకలు తెచ్చి తోమింతు పళ్ళూ
 రావూరి చెరువులో కడిగింతు నోరు.పళ్ళు.

వేప పుడకలు తెచ్చి తోమింతు పళ్ళూ
 వేమూరి చెరువులో కడిగింతు నోరు .పళ్ళు.

మర్రి పుడకలు తెచ్చి తోమింతు పళ్ళు
మా ఊరి చెరువులో కడిగింతు నోరు .పళ్ళు.

# వియ్యపురాలి పాట

వివరామెరుగని వియ్యపురాలికి విడిదిల్లు చూపితిమి

వివరామెరుగని, వియ్యపురాలు. విడిదిలో ఉండదుగా

1) వెండి పుల్ల, వెండి ఆకు విడిదికి పంపితమ పొరపళ్ళ వియ్యపురాలు పళ్ళేతోమదుగా 2. వి.

2) అగరు నూనె దంతపు దువ్వెన విడిదికి పంపితిమి చింపిరి తల గల వియ్యపురాలు చిక్కే లేతుదుగా|| వి.

3) సన్న జాజులు మల్లేమొగ్గలు విడిదికి పంపితిమి. బట్టతల గల వియ్యపురాలు పూంవ్వే ముడవదుగా .వి.

14) హరతి కర్పూరపు దండలూ విడిరికి పంపితిమి . కొంగ మెడ గల వియ్యపురాలు దండే వేయదుగాని ||

5) బనార్సు చీర సక్కీరవిక విడిదికి పంపితిమి అబ్బబ్బ ఇవన్నీ మాకు అలవాట్లే దనె గా || 2 ||

6) తమల పాకులు వక్కలు మేము విడిదికి పంపితమి ముక్క పళ్ళ వియ్య పురాలు ఆకే వేయదుగా ||